bpni
putting child nutrition at the forefront of social change

# ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు 2025
# (ఆగస్టు01-07)

IBFAN
defending breastfeeding

### స్థిరమైన మద్దతు ఇచ్చే వ్యవస్థలను ఏర్పరిచి :

## తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహానికి ప్రాధాన్యత

(దేశ వ్యాప్తంగా ప్రభుత్వ మరియు ప్రైవేటు ప్రసూతి ఆసుపత్రులలో ప్రసవిస్తున్న తల్లులకు సహకరించి తల్లి పాల సంస్కృతిని ప్రోత్సహిద్దాం)



**BPNI** సంస్థ (భారతదేశం తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహక నెట్‌వర్క్) వారు " స్థిరమైన మద్దతు ఇచ్చే వ్యవస్థలను ఏర్పరిచి:తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహానికి ప్రాధాన్యత ఇద్దాం" అను అంశాన్ని ఈ సంవత్సరం 2025 తల్లిపాల వారోత్సవాల సందేశంగా ప్రకటించారు.

ఇందులో ముఖ్యంగా తల్లులు తమ పిల్లలకు విజయవంతంగా పాలివ్వడానికి అనుకూల వాతావరణం మరియు పాలపొడి పరిశ్రమలవారి విపరీత వాణిజ్య ప్రకటనల నుండి తల్లిపాల సంస్కృతికి రక్షణ అనే 2 విషయాలు ప్రస్తావించబడినవి.ఈ 2 విషయాలు ప్రధానముగా ప్రసూతి ఆసుపత్రులలో అమలు కావడమే లక్ష్యం.

ఇందులకు ప్రభుత్వాలను, ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆరోగ్య వ్యవస్థలను, పౌర సమాజ సంస్థలను మరియు వ్యక్తులను తల్లిపాల సంస్కృతికి మద్దతు మరియు రక్షణకు ప్రాధాన్యత ఇవ్వడంలో భాగస్వాములవ్వమని **BPNI** సంస్థ ఆహ్వానిస్తోంది.




### ఈ సంవత్సరం వారోత్సవాల లక్ష్యాలు

1. ఆసుపత్రుల్లో తల్లిపాల సంస్కృతికి మద్దతు మరియు రక్షణలో ఉన్న కీలక లోపాల గురించి ప్రజలకు మరియు పాలనాధికారులకు అవగాహన కల్పించడం.
2. అవసరమైన విధాన మార్పులకు ప్రయత్నం చేయడం మరియు చట్టపరమైన చర్యల కోసం పిలుపునివ్వడం.
3. భారతదేశంలోని రాష్ట్రాల్లో చురుకైన చర్యలు తీసుకునేలా సమాయత్త పరచడం, తద్వారా తల్లిపాల సంస్కృతికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం.



BP-33, Pitampura, Delhi-110034 +91-11-42683059 bpni@bpni.org @bpniindia

# మాతా శిశు ఆసుపత్రుల్లో తల్లిపాల సంస్కృతికి మద్దతు అవసరం ఎందులకు?

ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) ప్రకారం, తల్లిపాలు శిశు ఆరోగ్యం మరియు జీవనరక్షణకు అత్యంత ప్రభావవంతమైన మార్గాలలో ఒకటి. ఇది పిల్లలను విరేచనాలు, న్యూమోనియా వంటి సాధారణ వ్యాధుల నుండి రక్షించే ప్రతిరక్షకాలను కలిగి ఉంటుంది. తల్లిపాలతో పెరిగే పిల్లలు మేధస్సు పరీక్షల్లో మెరుగ్గా ఉంటారు, అధిక బరువు, మధుమేహం వంటి సమస్యలకు తక్కువగా లోనవుతారు. తల్లిపాలు ఇచ్చే మహిళలకు గర్భాశయ మరియు అండాశయ క్యాన్సర్ల రిస్క్ కూడా తక్కువగా ఉంటుంది.

కానీ పాల పౌడర్ పరిశ్రమల వారి సత్యదూరమైన మార్కెటింగ్ వలన తల్లిపాలిచ్చే తల్లుల సంఖ్య మరియు తల్లిపాలు ఇచ్చే వ్యవధిని దెబ్బతీస్తోంది. నిర్దేశించినంత కాలం (బిడ్డ పుట్టినప్పటి నుండి 2 సం॥ల వయస్సు వరకు) తల్లిపాలు ఇవ్వకపోవడం మరియు 6 నెలల వయస్సు మీదట బిడ్డకు తగినంత అనుబంధ ఆహారం ఇవ్వకపోవడం వలన చిన్నపిల్లలలో పోషకాహార లోపం, తక్కువ బరువు, అధిక బరువు వంటి సమస్యలకు దారితీస్తుంది.

**Fig. 1: NFHS-5** (జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే)
2 సం॥ లోపు పిల్లల పోషణ విధానంలోని కీలక సూచికలు




ఇన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికి ప్రక్కన చూపబడిన

**Fig.1** విధంగా మన దేశంలో 2 సం॥లోపు పిల్లల పోషన విధానం ఆశించినట్టుగా లేదు. భారతదేశంలో NFHS-5 (2021) గణాంకాల ప్రకారం, 88.6% ప్రసవాలు ఆసుపత్రుల్లో జరుగుతున్నా, కేవలం 41.8% తల్లులు మాత్రమే ప్రసవం తర్వాత ఒక గంటలోపు తల్లిపాలను ప్రారంభిస్తున్నారు.

**Fig.2** ఇది ఒక స్పష్టమైన వ్యత్యాసాన్నిసూచిస్తుంది,దీన్ని అధిగమించేందుకు ఆసుపత్రుల్లో తల్లిపాల సంస్కృతి మద్దతు వ్యవస్థలను బలపరచడం అత్యవసరం.

**Fig.2** భారతదేశంలో NFHS-5 (2021) గణాంకాల ప్రకారం భారతదేశంలో ఆసుపత్రులలో ప్రసవించేవారిలో మొదటి గంటలో తల్లిపాలు ప్రారంభించేవారు



# ప్రాధాన్యత ఎలా ఇవ్వాలి?

Fig.3 లో చూపబడిన విధంగా, చాలా రాష్ట్రాల్లో మొదటి గంటలో తల్లిపాలు ప్రారంభించే వారి సంఖ్య తక్కువగా ఉన్నాయని, అంతేకాకుండా 18 రాష్ట్రాల్లో ఈ సంఖ్య NFHS-4 కంటే NFHS-5 లో తగ్గిపోయినట్లు స్పష్టమవుతుంది. ఇది ఒక హెచ్చరికగా పరిగణించి భారతదేశంలోని ప్రతి రాష్ట్రం త్వరితగతిన నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలసిన అవసరమున్నది.

ఈ సమస్యకు పరిష్కారం ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయడంలోనే ఉంది అంటే ఆసుపత్రుల్లో రోజువారీ విధానాలు మరియు దీర్ఘకాలికంగా నిలిచే కార్యక్రమాలలో అవసరమైన మార్పులను చేపట్టడం అత్యవసరం.

## మన ఆసుపత్రులను తల్లిపాల సంస్కృతికి అనుకూలంగా మార్చుదాం

భారత ప్రభుత్వం WHO సూచించిన "విజయవంతమైన స్తనపానానికి (తల్లిపాల సంస్కృతికి దోహదపడే) పది సూచనలు" ఆధారంగా MAA కార్యక్రమాన్ని ప్రారంభించింది. అయితే ఈ కార్యక్రమం ప్రైవేట్ రంగానికి పూర్తిగా చేరకపోవడం ఒక ప్రధాన లోపం. ప్రైవేట్ రంగంలోనే సుమారు 40% ప్రసవాలు జరుగుతున్న నేపథ్యంలో, వారిని చేరుకునే విధమైన ప్రత్యేక వ్యూహాలు రూపొందించాల్సిన అవసరం ఉంది.

పది సూచనలు ఒక స్పష్టమైన రూపరేఖను అందించినా, అవి భారతదేశంలోని ఆసుపత్రులలో అమలవుతున్న తీరు అసంగతంగా, అంతర్దృష్టిలేని విధంగా ఉంది. అనవసరంగా బిడ్డలకు పాల పౌడర్ ఉపయోగిస్తున్న ఘటనలు వరుసగా నివేదించబడుతున్నాయి.

చాలా ఆసుపత్రుల్లో స్తనపాన విధానం లేదు, స్తనపాన ఆచరణలు పర్యవేక్షించబడటం లేదు, అలాగే IMS చట్టం అమలు బలహీనంగా ఉంది. ప్రభుత్వ ఆసుపత్రుల కార్యక్రమాలైన LaQshya మరియు NQAS పథకాలు WHO వారి తల్లిపాల సంస్కృతికి దోహదపడే పది సూచికలను కలిగి ఉండటం లేదు.

ఆరోగ్య సేవా సంస్థల సభ్యులకు తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహానికి ఇచ్చే శిక్షణలో WHO వారి తల్లిపాల సంస్కృతికి దోహదపడే పది సూచికలను కలిగి ఉండటం లేదు.

ఈ లోటును పూరించేందుకు BPNI ఒక వినూత్నమైన కార్యక్రమాన్ని రూపొందించింది:"స్తనపానానికి (తల్లిపాల సంస్కృతికి) అనుకూలమైన ఆసుపత్రుల గుర్తింపు" ( BREASTFEEDING FRIENDLY HOSPITAL ACCREDITATION).

ఈ గుర్తింపు ద్వారా ముఖ్యంగా ప్రసూతి ఆసుపత్రిలో తల్లిపాల సంస్కృతికి అనుకూలించే సంఘటిత మార్పులు, ఉదాహరణకు స్తనపాన పర్యవేక్షణ మరియు మద్దతు వ్యవస్థలు ఏర్పాటు చేయవచ్చు.

ఈ కార్యక్రమం రెండు దశల్లో అమలు కాబడుతుంది

1. ఆసుపత్రి స్వీయ-అంచన (Self-assessment)
2. స్వతంత్ర అంచనాదారుల ద్వారా
   బాహ్య అంచనా (External assessment)

ఈ అంచనాల నివేదిక ఆధారంగా, ఆసుపత్రి గ్రేడ్ 1కు అర్హత సాధిస్తే, అది 3 సంవత్సరాల పాటు గుర్తింపు ధృవపత్రాన్ని పొందుతుంది.

గ్రేడ్ 2 నుండి గ్రేడ్ 5 వరకు వచ్చిన ఆసుపత్రులకు, BPNI వారు గ్రేడ్ 1కి చేరుకునేలా ఒక సంవత్సరం పాటు సాంకేతిక మద్దతు అందిస్తారు.

## తల్లిపాల సంస్కృతి అనుకూల ఆసుపత్రుల గుర్తింపుకు (BFHI Accreditation) కావలసిన వనరులు (Resources):

BPNI వారి క్రింద కనపరచిన పలు ఉచిత టూల్స్ ఆసుపత్రులు గుర్తింపు కోసం సిద్ధమవ్వడంలో ఉపయోగించుకోవచ్చు.

1. ఆసుపత్రుల కోసం మోడల్ స్తనపాన విధానం
2. గర్భధారణసమయంలో సన్నాహక శిక్షణకార్యక్రమం
3. మాతృత్వ ఆసుపత్రుల్లో స్తనపాన డేటాను ట్రాక్ చేసే సాధనం
4. కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు 18 సూచికలు
5. IMS చట్టంపై అవగాహన కల్పించే ప్రెజెంటేషన్ (PPT)
6. తల్లులకు డిశ్చార్జ్ తర్వాత మద్దతు కోసం ఫాలో-అప్ ఫార్మాట్
7. ఆసుపత్రి స్తనపాన కమిటీ ఏర్పాటుకు టెంప్లేట్

ఈ మార్గదర్శకాల ద్వారా ఆసుపత్రుల్లో తల్లులకు మరియు శిశువులకు మద్దతు మరింత మెరుగుపడి, ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలన్నింటిలోనూ ప్రసవించిన మొదటి గంటలో తల్లిపాలు ప్రారంభించే వారి సంఖ్య గణనీయంగా పెంపొందించవచ్చును.

### కార్యాచరణసూచనలు (ACTION IDEAS)


**పౌర సమాజం కోసం(For Civil Society):**

- మీ పరిసరంలోని ఆసుపత్రిలో స్తనపాన విధానం ఉందా లేదా? అనే అంశాన్ని పరిశీలించడం మరియు స్తనపాన డేటా పర్యవేక్షణ ఎలా జరుగుతుందో చూడడం.
- ఆసుపత్రులు స్తనపానానికి అనుకూలంగా మారేందుకు అవసరమైన వనరులను వారితో పంచుకోవడం. ఆసుపత్రులను BPNI బృందంతో లింక్ చేసి, వారి ఆసక్తిని ఈ లింక్ ద్వారా నమోదు చేయించడం. https://www.bpni.org/breastfeeding-friendly/
- ఆన్‌లైన్ వేదికల ద్వారా అవగాహన కార్యక్రమాలను అందించడం.

**ప్రభుత్వాల కోసం(For Governments):**

- MAA ప్రోగ్రాం మరియు విజయవంతమైన స్తనపానానికి పది సూచనల అమలును మరింత బలంగా రూపొందించడం.
- ప్రైవేట్ ఆసుపత్రులకు స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయడం.

**Fig. 3 రాష్ట్రాలవారిగా ఆసుపత్రులలో ప్రసవించే తల్లుల వివరాలు, ప్రసవించిన మొదటి గంటలో తల్లిపాలు ప్రారంభించే వారి వివరాలు - జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే - 5 (2021)**




పై పట్టికలో వివిధ రాష్ట్రాలలోని వివరాలు పరిశీలించినట్లైతే ప్రసూతి ఆసుపత్రులలో తల్లిపాల సంస్కృతికి ఉన్న అంతరాలు విశదమౌతుంది

తల్లి పాల ప్రత్యామ్నాయాలు, శిశు ఆహారాలను ఉత్పత్తి చేసే కంపెనీల వాణిజ్య ప్రకటనల ప్రభావం నుండి తల్లులను మరియు శిశువులను రక్షించడం.

## తల్లులకు రక్షణ (PROTECTING MOTHERS):

2025 మేలో, ప్రపంచ ఆరోగ్య సభ (World Health Assembly) ఒక తీర్మానాన్ని ఆమోదించింది, ఇది పాలపౌడర్ పరిశ్రమల వారి డిజిటల్ మార్కెటింగ్‌ను నియంత్రించేందుకు ఉద్దేశించబడినది. ఈ తీర్మానం, ఈ ఉత్పత్తులకు ఆన్‌లైన్ వేదికలపై పెరుగుతున్న ప్రభావాన్ని గుర్తించి,వాటిపై నియంత్రణకోసం అవసరమైన చర్యల్ని సూచిస్తుంది.

WHO (World Health Organisation) ఈ డిజిటల్ మార్కెటింగ్‌ను నియంత్రించేందుకు సాంకేతిక మార్గదర్శకాలను అందిస్తుంది. భారతదేశం ప్రపంచ ఆరోగ్య సభ (WORLD HEALTH ASSEMBLY) నిర్ణయాలకు కట్టుబడి ఉంది. దీనిప్రకారం, భారతదేశం 1992లో తల్లి పాల ప్రత్యామ్నాయాలు, పాల బాటిళ్లు మరియు శిశు ఆహారాల ఉత్పత్తి, సరఫరా మరియు పంపిణీ నియంత్రణచట్టాన్ని (Infant Milk Substitutes, Feeding Bottles & Infant Foods-Regulation of Production, Supply & Distribution-IMS Act)పిమ్మట 2003లో సవరణచట్టాన్ని తీసుకొచ్చింది.

ఈ చట్టం ప్రకారం, ఏ రూపంలోనైనా (డిజిటల్ సహా) తల్లి పాల ప్రత్యామ్నాయాలు మరియు శిశు ఆహారాల ప్రమోషన్ నిషిద్ధం. భారతదేశంలో డిజిటల్ మార్కెటింగ్ పెరుగుతున్న నేపథ్యంలో, తల్లుల మరియు పిల్లల ఆరోగ్యం దృష్ట్యా ఈ చట్టాన్ని కఠినంగా అమలు చేయడం అత్యవసరం.

IMS చట్టం నిర్వచనం ఇలా ఉంది:

(a) “ప్రచారం” అంటే ఏదైనా నోటీస్, సర్క్యులర్, లేబుల్, ర్యాపర్ లేదా ఏదైనా దృశ్య ప్రాతినిధ్యం, ప్రకటన : వెలుగు, శబ్దం, పొగ లేదా వాయు ద్వారా లేదా ఎలక్ట్రానిక్, ఆడియో లేదా విజువల్ ట్రాన్స్‌మిషన్ ద్వారా జరుగుతుందని భావించబడుతుంది.

Sec. 3 ప్రకారం:

ఎవరూ ఈ క్రింది చర్యలు చేపట్టకూడదు:

(a) తల్లి పాల ప్రత్యామ్నాయాలు, ఫీడింగ్ బాటిళ్లు లేదా శిశు ఆహారాల పంపిణీ, అమ్మకం లేదా సరఫరా కోసం ప్రకటన చేయరాదు లేదా ప్రచారంలో పాల్గొనరాదు.

(b) ఈ ఉత్పత్తుల ప్రమోషన్‌లో పాల్గొనరాదు.

కానీ

BPNI విడుదల చేసిన భారతదేశంలోని పాల పౌడర్ కంపెనీల IMS చట్టం ఉల్లంఘనలు రిపోర్టు 2022-23 (Indian Baby Food Law Offenders Report 2022-23) ప్రకారం, IMS చట్ట ఉల్లంఘనలు భారతదేశ వ్యాప్తంగా వేగంగా పెరుగుతున్నాయి. ఈ నివేదికలో ముఖ్య నిబంధనల ఉల్లంఘనలను తెలుయజేస్తున్నారు.

Sec. 3: ప్రకారం శిశు పాల ప్రత్యామ్నాయాలు మరియు ఫీడింగ్ బాటిళ్ల ప్రకటనలు, ప్రమోషన్ నిషేధం

Sec. 4: ప్రకారం తల్లులు లేదా వారి కుటుంబాలకు బహుమతులు, డిస్కౌంట్లు, నమూనాలు ఇవ్వడం నిషిద్ధం

Sec. 9: ప్రకారం బేబీ ఫుడ్ కంపెనీల ద్వారా ఆరోగ్య సేవా సంస్థల ఉద్యోగులకు లేదా వారి కార్యక్రమాలకు స్పాన్సర్ చేయడం నిషిద్ధం

పెరిగిపోతున్న ప్రమాదకర ధోరణులు:

- సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, తల్లుల ఇన్‌ఫ్లుయెన్సర్లు, మరియు ఆన్‌లైన్ డిస్కౌంట్ ప్రచారాలు ద్వారా ఆకర్షణీయ డిజిటల్ మార్కెటింగ్
- ఇ-కామర్స్ ప్లాట్‌ఫార్మ్‌లపై దారితప్పించే ప్రమోషన్లు
- వైద్యుల మరియు మెడికల్ కాన్ఫరెన్సులకు స్పాన్సర్ చేయడం (విద్యా మద్దతు పేరుతో), ఇవి వైద్య నైతికతను దెబ్బతీయడమే కాకుండా, పిల్లల పోషక ఆహారం నిర్ణయాలను ప్రభావితం చేస్తూ, నేరుగా IMS చట్ట ఉల్లంఘనకు దారితీస్తున్నాయి.

-IMS చట్టం స్పష్టంగా నిషేధించినప్పటికీ, పర్యవేక్షణమరియు అమలు బలహీనంగా ఉన్నందున, ముఖ్యంగా డిజిటల్ మరియు ఆరోగ్య రంగాలలో, ఈ విధమైన ప్రబలమైన ఉల్లంఘనలకు వ్యతిరేకంగా దృఢమైన అమలు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

### కార్యాచరణసూచనలు (ACTION IDEAS)

పౌర సమాజం కోసం: (For Civil Societies)


-మీరు సోషల్ మీడియాలో బ్రౌజ్ చేస్తున్నపుడు, 2 సంవత్సరాల లోపు పిల్లల కోసం ఉద్దేశించిన బేబీ ఫుడ్ ప్రకటనలు కనిపిస్తే, వాటిని రికార్డ్ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి మరియు BPNI కి నివేదించడం.

- మీ రాష్ట్ర ఆరోగ్య అధికారులను సంప్రదించి తగిన చర్యలు తీసుకోవాలంటూ అభ్యర్థించడం.


ప్రభుత్వాల కోసం: (For Governments)

- ఆసుపత్రి సిబ్బందికి IMS చట్టాన్ని స్పష్టంగా వివరించే ప్రత్యేక శిక్షణమాడ్యూళ్లు రూపొందించి అందించడం.
- IMS చట్టం అమలును పర్యవేక్షించేందుకు రాష్ట్ర స్థాయిలో మానిటరింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేయడం, ఇందులో సివిల్ సర్జన్‌లను అధికారిక అధికారులుగా నియమించడం.


# డిజిటల్ మార్కెటింగ్ ద్వారా ఇటీవల నమోదైన ఉల్లంఘనల ఉదాహరణలు





*Accessed on 10/04/2023 at 8:43 am and 18/05/2023 at 3:12 pm*
*Link: https://www.youtube.com/shorts/TnMfJSZrxdM and https://www.youtube.com/@Littleglove*




*Accessed on (R) 10/02/2023 at 12:41 pm and (L) 16/05/2023 at 21:38 pm*





*Accessed on (R) 10/02/2023 at 5:46 pm and (L) 26/01/2023 at 1:20 pm*







*Accessed on 15/05/2023 on www.flipkart.com Link: https://www.flipkart.com/nestle-nan-pro-follow-up-formula-powder-stage-3/p/itm64367a930ea92*




చిత్రం 1: YouTube ఛానల్ Littleglove (11.2 మిలియన్ ఫాలోయర్స్) లో ఒక తల్లి ఇన్ఫ్లుయెన్సర్ Enfamil A (8 నెలల పైబడి) ఉత్పత్తిని ప్రమోట్ చేయడం జరిగింది. ఇది IMS చట్టం యొక్క సెక్షన్ 3(c) మరియు 8(3) ఉల్లంఘిస్తుంది, ఎందుకంటే ఆరోగ్య కార్యకర్తలు కాని వ్యక్తులు తల్లి పాల ప్రత్యామ్నాయాలను ప్రదర్శించడం లేదా ప్రోత్సహించడం నిషిద్ధం.

చిత్రం 2: Slurrp Farm వారి ఇన్స్టాగ్రామ్ ప్రకటనలలో అనుష్కా శర్మ, ఒక శిశువును ఉపయోగించి, శిశు ఆహార ఉత్పత్తులపై డిస్కౌంట్ ఆఫర్లు ఇచ్చింది. ఇది IMS చట్టం సెక్షన్ 3(a), 3(c), మరియు 4(c)ను ఉల్లంఘించగా, ఇందులోని ప్రచారం, సెలబ్రిటీలను లేదా శిశువులను ఉపయోగించి ప్రమోషన్, మరియు అమ్మకాలను ప్రోత్సహించే ప్రలోభాలపై నిషేధం ఉంటుంది.

చిత్రం 3: Baby Forest Ayurveda, ఇన్స్టాగ్రామ్‌లో Meera Kapoor తో కలిసి శిశు ఫీడింగ్ బాటిళ్ల ప్రకటనను ప్రచారం చేసింది. ఇది IMS చట్టం సెక్షన్ 3(a) మరియు 3(c)లకు వ్యతిరేకం, ఎందుకంటే ఇది పిల్లల పోషక ఆహార ఉత్పత్తులపై ప్రకటన మరియు సెలబ్రిటీ ప్రమోషన్‌ను నిషేధిస్తుంది.

చిత్రం 4: Organic Formula Shop India యొక్క HiPP infant milk substitute ఉత్పత్తులు ఇన్స్టాగ్రామ్ ద్వారా ప్రకటన చేయబడ్డాయి మరియు డిస్కౌంట్లు ఇవ్వబడ్డాయి. ఇది IMS చట్టం సెక్షన్ 3(a) మరియు 4(c) ఉల్లంఘన, ఇందులో ప్రచారం మరియు అమ్మకాలను పెంచేందుకు ప్రలోభాలపై నిషేధం ఉంది.

చిత్రం 5: Nestlé NAN PRO (స్టేజ్ 3) ఉత్పత్తి Flipkart వెబ్‌సైట్‌లో డిస్కౌంట్ ఆఫర్‌తో లిస్టు చేయబడింది. ఇది IMS చట్టం సెక్షన్ 4(c) ఉల్లంఘన, ఇది తల్లి పాల ప్రత్యామ్నాయాల అమ్మకాలను ప్రోత్సహించే ప్రలోభాలను నిషేధిస్తుంది.

చిత్రం 6: HiPP Infant Milk Substitute (Organic Formula Shop India నుండి) ఇన్స్టాగ్రామ్‌లో ప్రకటనలు మరియు డిస్కౌంట్ ఆఫర్లతో ప్రమోట్ చేయబడింది. ఇది IMS చట్టం సెక్షన్ 3(a) మరియు 4(c) ఉల్లంఘన, ఇందులో ప్రచారం మరియు అమ్మకాలను పెంచేందుకు ప్రలోభాలు నిషేధించబడ్డాయి.


***Useful resources***

1.WHO. https://www.who.int/health-topics/breastfeeding#tab=tab_1
2.WHO. (2017). Global Nutrition Targets 2025: Policy brief series. https://www.who.int/publications/i/item/WHO-NMH-NHD-14.2
3.WHO. (2022). Scope and impact of digital marketing strategies for promoting breastmilk substitutes https://www.who.int/publications/i/item/9789240046085
4.International Institute for Population Sciences (IIPS) & ICF. (2021). National Family Health Survey (NFHS-5), 2019–21: India. Mumbai: IIPS. https://dhsprogram.com/pubs/pdf/FR375/FR375.pdf
5.World Health Organization (WHO), & United Nations Children's Fund (UNICEF). (2018). Implementation guidance: Protecting, promoting and supporting breastfeeding in facilities providing maternity and newborn services – The revised Baby-friendly Hospital Initiative. Geneva: WHO. https://www.who.int/publications/i/item/9789241513807
6.World Health Organization (WHO). (2017). Protecting, promoting and supporting breastfeeding in facilities providing maternity and newborn services: Guideline. Geneva: WHO. https://www.who.int/publications/i/item/9789241550086
7.The Infant Milk Substitutes, Feeding Bottles and Infant Foods (Regulation of Production, Supply and Distribution) Act. (1992, Amended 2003). Government of India. https://www.indiacode.nic.in/handle/123456789/1958?view_type=browse



bpni
putting child nutrition at the forefront of social change

IBFAN
defending breastfeeding

**Breastfeeding Promotion Network of India (BPNI)**
Address: BP-33, Pitampura, Delhi 110 034. Tel: +91-11- 42683059

bpni@bpni.org http://www.bpni.org
@bpniindia @bpni.org
https://www.youtube.com/user/bpniindia


**BPNI గురించి**

భారతదేశ తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహక నెట్‌వర్క్ (BPNI) 33 సంవత్సరాల చరిత్ర కలిగిన, లాభాపేక్ష లేని, స్వతంత్రంగా నమోదు చేయబడిన జాతీయ సంస్థ. ఈ సంస్థ ప్రధానంగా తల్లిపాల సంస్కృతిని రక్షించడం, ప్రోత్సహించడం మరియు మద్దతు ఇవ్వడం, అలాగే శిశువులు మరియు చిన్నపిల్లలకి సరైన అనుబంధ ఆహారాన్ని ప్రోత్సహించడం కోసం పనిచేస్తుంది. BPNI నిబంధనల విశ్లేషణ, పాలసీ వాదనలు, సమాజ చైతన్యం, సమాచారం పంచుకోవడం, విద్య, పరిశోధన, శిక్షణమరియు IMS చట్టానికి అనుగుణంగా కంపెనీల అనుసరణను పర్యవేక్షించడం వంటి విధానాల ద్వారా పనిచేస్తుంది.

BPNI ప్రపంచవ్యాప్తంగా World Breastfeeding Trends Initiative (WBTi) కార్యక్రమానికి గ్లోబల్ సెక్రటేరియట్‌గా వ్యవహరిస్తోంది. ఈ కార్యక్రమం వివిధ దేశాల్లో స్తనపానానికి సంబంధించిన విధానాలు మరియు కార్యక్రమాలను విశ్లేషించి, తగిన చర్యలు తీసుకునేలా సమాయత్తపరుస్తుంది. BPNI అంతర్జాతీయంగా ప్రసిద్ధమైన International Baby Food Action Network (IBFAN) లో భాగంగా కూడా ఉంది.

- BPNI నైతిక విధానం (Ethical Policy)
- BPNI బేబీ ఫుడ్, ఫీడింగ్ బాటిళ్లు, శిశు ఆహార సంబంధిత పరికరాలను తయారుచేసే కంపెనీల నుండి ఎలాంటి నిధులు లేదా మద్దతును స్వీకరించదు.
- BPNI కి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా స్వార్థపూరిత ప్రయోజనాలున్న సంస్థలతో భాగస్వామ్యం ఉండదు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు జరుపుకునే సమయంలో ప్రతి ఒక్కరూ ఈ నైతిక ధోరణిని పాటించాలని BPNI కోరుతోంది.

రచన మరియు ఎడిటింగ్: డా. అరుణ్ గుప్తా మరియు డా. నుపూర్ బిడ్లా  డిజైన్: అమిత్ దహియా


WBW 2025 Telugu Action Folder
Resource: BPNI's WBW 2025 English Action Folder
Telugu Translation by:
**Dr. K. Kesavulu**
MBBS DCh NIPCP FIAP
Member National Advisory Committee-BPNI
BPNI Trainings Co-ordinator,
IYCF National Trainer & Course Director
President: IAP Sri Sathya Sai District Branch,
President: NNF Sri Sathya Sai District Branch,
CIAP EB Member 2000 & 2024, AP
Former Civil Surgeon Paediatrician &
Medical Superintendent Dist. Hospital,
Hindupur - 515 201. Sri Sathya Sai Dt. A.P.
email: doctorkesavulu@gmail.cim